తేది: 25.03.2017

ద్రావిడ విశ్వవిద్యాలయం తమిళం మరియు అనువాద అధ్యయన శాఖ డా.ఆర్.వివేకానంద గోపాల్ సదస్సు సంచాలకులుగా "ట్రెండ్ సెట్టింట్ తమిళ్ నావల్స్ ఇన్ 20 సెంచ్యురీ" అన్న అన్న అంశంపై రెండు రోజుల యుజిసి జాతీయ సదస్సును ఎమెనో భవనంలో శనివారం ప్రారంభించారు. ఈ సదస్సుకు వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కొన్ని నవలలు ఆయా కాలాల్లో ఒక ప్రత్యేక ఒరవడిని సృష్టిస్తాయని పేర్కొన్నారు. రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ... నవలని చదవటం వల్ల మనిషికి ఒక పరిపూర్ణత వస్తుందని, సమాజంలో సక్రమంగా ఎలా ప్రవర్తించాలో తెలుస్తుందన్నారు. యువతపైన తమిళ నవల ప్రభావం ఎంతగానో ఉందని తెలియజేశారు.

సదస్సు ఈ సదస్సులో పుదుచ్చేరి నుండి విచ్చేసిన ప్రఖ్యాత విమర్శకులు డా.పంచాంగం మాట్లాడుతూ.. ఆధునిక తమిళ్ సాహిత్యంలో వెలువడిన రచనలపైన ఏర్పాటైన మొదటి సదస్సుగా పేర్కొంటూ, తమిళ శాఖ పరిశోధక విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయుక్తం కాగలదని పేర్కొన్నారు. సదస్సు కోఆర్డినేటర్ డా.టి.విష్ణుకుమరన్ వందన సమర్పణ చేశారు. వివిధ విద్యా సంస్థల నుండి విచ్చేసిన ప్రముఖులు పత్రసమర్పణలు చేశారు. ఈ సదస్సులో వివిధ శాఖల పీఠాధిపతులు, శాఖాధిపతులు, పరిశోధ విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



